
# నవభూమి

## జిల్లా అనుబంధం

04 ఆగస్టు,2025 సోమవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in



### నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే

# ప్రసక్తే లేదు

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- కృష్ణ, గోదావరి జిల్లాల వినియోగంలో గత పాలకుల వైఫల్యం
- బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో అడ్డుకుంటుంది
- 22 వేల 500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- 95 లక్షల రేషన్ కార్డులు, 51 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం అమలు
- ముదిగొండ మండలం కమలాపురంలో 10 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి, పెదమండవ గ్రామంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం

6

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఆగస్టు 03:** కృష్ణా, గోదావరి నదులలో నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలో పర్యటించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఎం.డి. లక్ష్మీ లతో కలిసి కమలాపురం గ్రామంలో 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రైతులు, ప్రజలనుద్దేశించి మాట్లాడారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో 5 లక్షల 91 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం ఉంటే, గత 20 నెలల కాలంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 10 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గిడ్డంగుల నిర్మాణానికి కృషి చేస్తున్నామని అన్నారు. సకాలంలో సాగు నీటి సరఫరా, రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం వల్ల దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి మన రైతులు సాధించారని అన్నారు. నాగార్జున సాగర్ టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీటి ఇబ్బంది వల్ల మనం నష్టపోతున్నామని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ నిండదని, దీని వల్ల ఖమ్మం జిల్లా రైతాంగం నష్ట పోతుందని అన్నారు. గత పాలకులు కృష్ణ, గోదావరి నదులపై ప్రాజెక్టు కట్టలేదని అన్నారు.

కృష్ణాపై జూరాల, కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తి చేశాయని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టారని డిప్యూటీ సీఎం విమర్శించారు. ప్రతి రోజూ 13 టీఎంసీల నీరు శ్రీశైలం ప్రాజెక్ట్ పై భాగం నుండి రాయలసీమకు లిఫ్ట్ చేసేలా వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 30 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని అన్నారు. గోదావరి నదిపై ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి, దేవాదుల ప్రాజెక్టులను నిర్మించామని ఖమ్మం జిల్లాలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల పనులు చేపట్టామని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు క్రింద తుమ్మిడి హట్టి నుంచి ఎల్లంపల్లి నీళ్ళు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేస్తే గత పాలకులు వాటిని నిర్లక్ష్యం చేశారని, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఒక చుక్క నీళ్ళు ఇవ్వలేదని అన్నారు. గత బీఆర్ఎస్ హయంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తే నీళ్ళు క్రిందికి వెళ్ళేవి కాదని అన్నారు. రాజకీయ విమర్శలకు తావు లేకుండా బనకచర్ల ప్రాజెక్టును అందరం వ్యతిరేకించాలని అన్నారు. సముద్రంలో పోతున్నాయని ప్రాజెక్టు కట్టుకుంటే తర్వాత నీటి పంపిణి సమయంలో నీటి కేటాయింపులు లభిస్తాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి బయటకు రాకుండా ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని అన్నారు. ప్రజల నీటి హక్కులు కాపాడే బాధ్యత పాలకులపై ఉందని, తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సమర్థవంతంగా వాదనలు వినిపించడం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడింది అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నాయకులు, మంత్రి లోకేష్ తెలివిగా మాట్లాడుతున్నారని, మా ప్రాజెక్టులను పూర్తి చేసిన తర్వాత వరద నీటిలో తెలంగాణ నీటి నిల్వ అవసరాలు తీర్చిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ప్రాజెక్టుల నిర్మాణంలో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఖమ్మం జిల్లాలో 7 మండలాలు లేకుండా విభజన చట్టం జరిగిందని, ఆర్డినెన్స్ ద్వారా 7 మండలాలను ఏ.పి. లో కలుపుతుంటే స్పందించలేదని అన్నారు. చుక్క నీటి వాటాను కూడా తెలంగాణ రాష్ట్రం వదులుకోవడానికి సిద్ధంగా లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

### ఘనంగా సున్నం రాజయ్య

# ఐదో వర్ధంతి

- సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ప్రదర్శన వర్ధంతి సభ
- పాల్గొన్న సీపీఎం నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు

**భద్రాచలం ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** ఏజెన్సీ ముద్దుబిడ్డ, మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలు, వర్గ పోరాటాలు ముందుకు తీసుకుపోవడమే సున్నం రాజయ్యకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే రమేష్ లు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య 5వ వర్ధంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలో పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించడం జరిగింది. ముందుగా సున్నం రాజయ్య స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ ఆవిష్కరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎం.బి. నర్సారెడ్డి లు సున్నం రాజయ్య స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో నాయకులు




మాట్లాడారు. భద్రాచలం నియోజకవర్గం లో మారుమూల గిరిజన గ్రామాలు అభివృద్ధి కోసం కామ్రేడ్ సున్నం రాజయ్య నిరంతరం పరితపించారని అన్నారు. నిస్వార్ధ ప్రజా సేవకుడు కామ్రేడ్స్ సున్నం రాజయ్య అన్నారు. సున్నం రాజయ్య ఎమ్మెల్యేగా భద్రాచలం నియోజకవర్గం సమస్యలతోపాటు సమస్త ప్రజలు, కార్మిక, ఉద్యోగ వర్గాల సమస్యలపై అసెంబ్లీలో తన గళాన్ని వినిపించారని అన్నారు. భద్రాచలం ఏజెన్సీలో విద్యా, వైద్యం,మౌలిక సదుపాయాల కొరకు, పోడు భూముల పట్టాల సాధన కోసం ఎనలేని కృషిచేసిన ఆదివాసి ఆత్మ బంధువు సున్నం రాజయ్య అని అన్నారు. నేటి యువతకు సున్నం రాజయ్య జీవితం ఆదర్శప్రాయం అని అన్నారు. నేడు భద్రాచలం నియోజకవర్గం సొంతం, స్వార్థం తప్ప ప్రజలు బాధలు



పట్టని ప్రజా ప్రతినిధులు, ప్రజా సంక్షేమం కోసం ఆలోచించని వారు నేడు ప్రజాప్రతినిధులుగా ఉండడం మన దౌర్భాగ్యం అని అన్నారు. నేడు దేశంలో మతోన్మాద శక్తులు కార్పొరేట్ శక్తులతో కలిసి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవశ్యకత మన మీద ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు వర్గ పోరాటాలు ముందుకు తీసుకుపోవడమే రాజయ్య గారికి ఇచ్చే ఘన నివాళి అని వారు అన్నారు. ఈ సభలో పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎంబి నర్సారెడ్డి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,నకిరికంటి నాగరాజు యు జ్యోతి, కుంజ శ్రీనివాస్,జీవనజ్యోతి,బి కుసుమ,ఎస్ అజయ్ కుమార్,కోరాడ శ్రీనివాస్, సంద్రా భూపేంద్ర, కొలగాని రమేష్, ఎస్.డి.ఫిరోజ్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి సతీష్ కుమార్, అధ్యక్షులు ఆది, ప్రజానాట్యమండలి నాయకులు గౌతమి, డి మాధవరావు, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రవీందర్, దుమ్ముగూడెం మండల నాయకులు బుల్లి సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు



## వెల్లి విరిసిన స్నేహ సుమం





**ఖమ్మం నవభూమి ఆగస్టు 3:** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో స్నేహితుల దినోత్సవానికి సంబంధించిన వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కుంటూ ఫ్రెండ్షిప్ బ్యాండ్ ధరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు స్నేహం జీవితానికి ఒక మంచి తోడని స్నేహమే జీవితం గా ఉండే స్నేహితులు ఒకరికొకరు ఎప్పుడు తోడై నేడే ఉంటారని ఆయన అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్నేహం అందులోను మంచి స్నేహం మనిషికి మంచి తోడని అందువలన మనిషి ఎప్పుడు సుఖాన్ని సుఖాన్ని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె

### ప్రధానోపాధ్యాయులు, వార్డెన్‌లను తక్షణమే విధుల నుండి తొలగింపు

**దమ్మపేట ఆగస్టు 3 నవభూమి:** దమ్మపేట మండలం చీపురుగూడెం గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్ నిర్వహణపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రధాన ఉపాధ్యాయులతో పాటు హాస్టల్ వార్డెన్ ను తక్షణమే విధులు నుండి తొలగించి చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థుల రిజిస్టర్ లో అవకతవకలను గుర్తించి పద్ధతి మార్చుకోవాలని ఇదే చివరి అవకాశమని హెచ్చరించారు. అలాగే మెనూ ప్రకారం భోజనం అందించాలని నాసిరకం కూరగాయలు సరుకులు వాడితే అందరిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. నాసిరకం కూరగాయలు అందించే కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ రద్దు చేసి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని అధికారులకు తెలిపారు. హాస్టల్ నిర్వహణ సరిగ్గా లేదని నేను మళ్ళీ వచ్చేసరికి అన్ని విషయాలు మెరుగుపరచాలని ప్రభుత్వ లక్ష్యాలను నీరుగార్చవద్దని అధికారులను హెచ్చరించారు.





# భూక్యా కౌసల్యకు ఘనంగా నివాళులు

■ హాజరైన విద్యాశాఖ అధికారులు, సేవా లాల్ సేన నాయకులు






**చుంచుపల్లి (కొత్తగూడెం) ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** కనిపెంచిన తల్లి తండ్రులను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు ఆ కుమారులు. తమను ప్రయోజికులను చేసిన తల్లి తమ నుండి దూరం కావడాన్ని జీర్ణించుకోలేక పోయారు ఆ కుమారులు. ఆ కుమారులే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ కార్యాలయం లో పనిచేసే భూక్యా మోహన్, వారి తమ్ముడు వీరు. వీరి తల్లి భూక్యా కౌసల్య ఇటీవల మరణించారు. కౌసల్య దశదిన కార్యక్రమం చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండా వారి స్వగృహంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి అనేక మంది అధికారులు, సేవా లాల్ సేన రాష్ట్ర నాయకులు, బంధు మిత్రులు అనేక మంది పెద్ద ఎత్తున పాల్గొని కౌసల్య చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. కుమారులను కలిసి తమ సానుభూతిని తెలియజేశారు. తమ తల్లిని దైవంతో సమానంగా ఎంతో మంచిగా చూసుకున్నారని, నేడు తమ నుండి దూరం కావడం బాధాకరమే అయినా ఆ బాధను దిగమింగుకుని, గుండె దిటవు చేసుకోవాలని హాజరైన పలువురు ఆ కుమారులను కోరారు. తల్లి మరణాంతరం ఆమె ఆత్మశాంతి



కోసం దశదిన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు ఆ కుమారులు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ జిల్లా విద్యాశాఖాధికారి ఎం వెంకటేశ్వరచారి, చుంచుపల్లి, జూలూరుపాడు మండల విద్యాశాఖ అధికారులు బాలాజీ, జుంకీలాల్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, ఐఈ కో ఆర్డినేటర్ ఎస్ కె సైదులు, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ అజ్మీరా జగన్, ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారి మాధవరావు, డిసిఈబి సెక్రెటరీ బి. నీరజ, నవభూమి దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్ తుమ్మలపల్లి ప్రసాద్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్యా మోహన్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సపావత్ బాలకృష్ణ చౌహన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా బాబులాల్, ఎస్ ఎస్ ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి చందు నాయక్, జిల్లా ట్రెజరర్ తేజావత్ కిషన్ నాయక్, అనేక మంది బంధు మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని కౌసల్య కు ఘనంగా నివాళులు అర్పించారు.

# స్నేహమేరా జీవితం..స్నేహమేరా శాశ్వతం

### రుద్రంపూర్ సింగరేణి హైస్కూల్ 1993 -1994 సంవత్సరంలో పదోతరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక

**కొత్తగూడెం ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదువులమ్మ తల్లి సాక్షిగా అని సినీ కవి రాసిన పాటకు నిలువెత్తు నిదర్శనం. సింగరేణి హై స్కూల్ రుద్రంపూర్ విద్యార్థులు, పదవ తరగతి చదివి 31 సంవత్సరాలు అయిపోయినప్పటికీ, ప్రతి సంవత్సరం స్నేహితుల దినోత్సవం అంటే అందరూ ఎక్కడ ఉన్న, ఎన్ని పనులున్నా, బాధ్యతలను పక్కకు పెట్టి, బాధ్యతగా స్నేహితుల దినోత్సవాన్ని ఒకచోట కలసి చేసుకుంటారు, స్నేహితులంటే మీరే అన్నట్టు ఆదర్శంగా నిలుస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని గతంలో ఉన్న రుద్రంపూర్ సింగరేణి హైస్కూల్‌లో 1993 బి1994 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకుని, ఉన్నత చదువుల కోసం వారందరూ విడిపోయి, ఆయన రంగాల్లో స్థిరపడ్డారు కొందరు ఉన్నత స్థానంలో మరికొందరు మధ్యమ స్థానంలో మరికొందరు అల్ప స్థానంలో ఉన్నప్పటికీ వారు ప్రతి సంవత్సరం స్నేహితుల దినోత్సవ సందర్భంగా తప్పకుండా కలుసుకుంటారు, తమ తమ హోదాలను తమ అంతస్తులను పక్కకు పెట్టి, ఎ క రూప దుస్తులను ధరిస్తారు. తమ బట్టలలో, తమ చేష్టలలో ఎక్కడ కూడా తమ హుందాతనం ఆగుపడకుండా తాము అందరం ఒకటే అనే భావన కల్పించినందుకు ప్రతి సంవత్సరం తాము చదువుకున్న స్కూల్ పేరుతో ఉన్న టీ షర్టులను



ధరించి, అన్ని మరచి తమ స్నేహితులకు గడుపుతారు, ఒకరి యోగక్షేమాలను మరొకరు అడిగి తెలుసుకుంటారు. తమలోఎవరైనా ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే అండగా నిలుస్తారు, ఆర్థికంగా బాగా లేని స్నేహితుని పిల్లల చదువులకు అయ్యే ఆర్థిక సహాయం కూడా వారు అందించుకుంటారు. తమకు ప్రాంతము, జాతి ,మతము అనేవి తమ దరిదాపులో ఉండమని ప్రతి సంవత్సరం ఇలా కలుసుకోవడం వల్ల యోగక్షేమాలు తెలుసుకోవడమే కాకుండా ఎవరెవరికి ఏ అవసరాలు ఉన్నాయి ఈ సంవత్సరంలో ఏం చేస్తే బాగుంటుందని చర్చించుకుంటామని తెలిపారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రాంతంలో ఫ్రెండ్షిప్ డే పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలు నిర్వహించుకుంటారు. ఆదివారం స్నేహితుల దినోత్సవం పాములేరులో జరుపుకున్నారు. సందర్భంగా వంటావార్పు చేసుకుని సహభక్తి భోజనాలు నిర్వహించుకొని, ఆటపాటతో ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో హనోక్ రాజ్, జోసఫ్, ఆది రామచందర్, కోడం వరప్రసాద్, బూర్గుల రాంద్రప్రసాద్, కంచె శ్రీనివాస్,బొక్క రామకృష్ణ, బొంతు శ్రీనివాస్, కుక్కల సారయ్య, నూతన్ బాబు, విజయ రాజు, మాతంగి రవికుమార్, సంగం రమేష్, పీటర్ రామకృష్ణ, సదానందం, బి .రవి కుమార్, హరిబాబు తదితరులు ఉన్నారు

# సకినాల సమ్మయ్య ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జిఎంకు వినతిపత్రం



**రుద్రంపూర్ ఆగస్టు 3 నవభూమి:** ఆగస్టు 6న జరగబోయే ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఏరియా కి ప్రత్యేక నిధులు కేటాయించాలని సింగరేణి బీసి, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 6 ఆగస్టు 1934న మారుమూల గ్రామాన హనుమకొండ జిల్లా అక్కంపేటలో జన్మించారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందిన ఆ మహనీయుని జయంతి వేడుకలను సింగరేణి యాజమాన్యం ఘనంగా నిర్వహించాలని, వాటికి అన్ని ఏరియాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, బీసీ మరియు ఓబీసీ అగ్ర నాయకత్వం ఆదేశాలు మేరకు ఆదివారం ఎస్ ఓ టు జిఎం కోటి రెడ్డి కి వినతిపత్రం అందజేసిన బిసి, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య, సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, రాజలపూడి సాంబమూర్తి, గోపు కుమార్, గట్టయ్య, మెంగనీ అశోక్, కమల్, కుసానా నరేందర్, వేముల నరేష్,నాగరాజు, రాజేష్, ఓంకార్, భర్తచంద్ర, నరసింహ, కృష్ణ, జనార్ధన్, ఈ. శ్రీనివాస్, పాల్గొన్నారు

# ఖాదర్‌ను పరామర్శించిన టీయుడబ్ల్యూజె (ఐజేయు) బృందం



**ఖమ్మం, నవభూమి ఆగస్టు 3:** టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే ఖాదర్ బాబా మాతృమూర్తి షేక్ వలియాన్ బి ఇటీవల మరణించగా సత్తుపల్లిలో ఖాదర్ బాబాని ఆదివారం టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర, జిల్లా నాయకులు కలసి తీవ్ర విచారం వ్యక్తం చేసి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, ఖమ్మం నగర అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధనచారి ఉన్నారు

# శ్రీనివాస్‌రెడ్డి మృతి పట్ల వడ్డేపల్లి రాజేశ్వరరావు సంతాపం

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3:** ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీన్‌దయాళ్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.విజయభాస్కర్‌రెడ్డి తండ్రి పి.శ్రీనివాస్‌రెడ్డి (తీవ్ర అస్వస్థత,గుండెపోటు)తో ఈరోజు మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, దీన్‌దయాళ్‌నగర్‌లోని వారి నివాసానికి వెళ్లి పార్థీవదేహం వద్ద ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తన తెలిపారు. కార్యక్రమంలో రామ్మోహన్, సతీష్ గౌడ్, నగేష్, కే.మహేందర్, జి.సాయిలు యాదవ్, సి.సతీష్ తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు





**పాల్వంచ టౌన్ ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. మరియు అన్నప్రా శనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, దేవస్థాన ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రాంరెడ్డి, అడుసుమిల్లి సాయిబాబు, చెవుగాని పాపారావు, ధర్మరాజుల నాగేశ్వరరావు, శనిగారపు శ్రీనివాసరావు, చెరుకూరి శేఖర్ బాబు దేవస్థాన సిబ్బంది, పర్యవేక్షించారు.

పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఎన్. ఎల్. సి ఇండియా లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్న కుమార్

శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో ఆదివారం ఉదయం ఎన్. ఎల్. సి ఇండియా లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్నకుమార్ మోటుపల్లి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనం తో పాటు అమ్మవారి శేష వస్త్రం ప్రసాదం ను వారికి అందజేశారు.

# కొమరారం పోలీసుల ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ







**గుండాల ఆగస్టు 3 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు శంబునిగూడెం, శెట్టిపల్లి గ్రామాలలోని 100 పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను రాబిన్ హుడ్ అనే స్వచ్ఛంద సంస్థ సహాయంతో కొమరారం పోలీసులు అందిచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలను సందర్శినప్పుడు కొంతమంది పేదవాళ్ళు కనీస కుటుంబ అవసరాలకు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వారి వివరాలు సేకరించి స్వచ్ఛంద సంస్థల సహాయంతో బియ్యం, కందిపప్పు, గోధుమ పిండి వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆదివాసి ప్రజలు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరినారు. యువత గంజాయి, మద్యపానం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపినారు. కొంతమంది ప్రజలు వాహనాల డ్రైవింగ్ పై అవగాహన లేకుండా అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ మద్యం తాగి డ్రైవ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారు. కావున వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తెలిపినారు. ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. గతంలో కూడా మెడికల్ క్యాంపులు, దోమతెరలు పంపిణీ, దుప్పట్లు, సోలార్ లైట్లు, నిత్యవసర సరుకులు, యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా శంభుని గూడెం, శెట్టిపల్లి గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు మరియు రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థకు ధన్యవాదాలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్, కొమరారం ఎస్సై నాగుల్ మీరా, గుండాల ఎస్సై సైదా రవూఫ్, పోలీస్ సిబ్బంది, రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# మున్నేరు నీటిని పాలేరుకు తరలించే యోచనను విరమించుకోవాలి



**గార్ల, నవభూమి, ఆగస్టు 3:** కాంగ్రెస్ ప్రభుత్వం మున్నేరు నీటిని పాలేరుకు తరలించే యోచనను విరమించుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ కోరారు.ఆదివారం గార్ల పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మున్నేరు నీటిని పాలేరుకు తరలించేందుకు విడుదల చేసిన ఉత్తర్వు 98 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత 50 సంవత్సరాలుగా ప్రభుత్వాలు మున్నేరు ప్రాజెక్టును పెండింగ్ లో ఉంచి ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. మున్నేరు ప్రాజెక్టును జీవోలకు, సర్వేలకు పరిమితం చేసి ఏజెన్సీ, గిరిజన ప్రాంతాలకు సాగు, త్రాగునీరు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టును ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు రాకుండా చేయడమే గాక మున్నేరు నీళ్లను సైతం ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు రాకుండా చేసే కుట్రలో భాగంగానే మున్నేరు నీటిని సీతారామ కెనాల్ ద్వారా పాలేరుకు తరలించడానికి 98 జీవోను విడుదల చేస్తూ 162 కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు పెట్టడానికి సిద్ధపడిందన్నారు. 100 కోట్లతో రూపాయలతో మున్నేరు ప్రాజెక్టు నిర్మిస్తే గార్ల, డోర్నకల్, కారేపల్లి, కామేపల్లి, ఖమ్మం రూరల్ మండలాలకు సాగు, తాగు నీరు అందుతుందన్నారు. పాలక పక్షాలు ఏజెన్సీ గిరిజన ప్రాంతాల పట్ల పూర్తి వివక్ష పూరిత వైఖరి అవలంబించడం దుర్మార్గమైన చర్య అన్నారు. జీవో నెంబర్ 98 ను రద్దు చేసి, మున్నేరు ప్రాజెక్టు నిర్మించి ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు సాగు, త్రాగు నీరు ఇచ్చేంత వరకు ఈ ప్రాంత ప్రజలు పాలకులపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,రాగం రమేష్,కృష్ణ మూర్తి,దారావత్ వీరన్న,కట్టెభోయిన భిక్షమయ్య,సక్క,దార్ల నాగేష్,మల్లారపు భిక్షం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిలో స్నేహబంధం అద్భుతమైనది

## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపిన మేడ



**ఏనుకూరు, నవభూమి ఆగస్టు 3 :** ఈ సృష్టిలో స్నేహబంధం అనేది చాలా అద్భుతమైనదని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ అన్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ కు ఏనుకూరు మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ నాయకులు మేడ ధర్మారావు స్నేహితుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే నివాసంలో ఆయన ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ స్నేహబంధం చాలా మధురమైనదని ఆటలాడే వయసు నుండి వృద్ధాప్యం వరకు స్థిరంగా ఉండేది ఒక స్నేహబంధం మాత్రమే అని అన్నారు. సృష్టిలో అక్క, తమ్ముళ్లు, అన్న, చెల్లెళ్లను ఆ దేవుడు సృష్టిస్తే ప్రజా జీవితంలో మాత్రం సొంతగా ఏర్పరచుకునే బంధమే స్నేహబంధం తెలిపారు. ప్రతి ఒక్కరూ అన్నా, తమ్ములలా , అన్నయ్య, చెల్లెలుగా కలిసిమెలిసి ఉండాలని ఆయన కోరారు. వైరా నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన స్నేహితుల దినోత్సవం తెలియజేశారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం జయప్రదం చేయండి

## ఏఐడబ్ల్యూసీఏ జిల్లా కార్యదర్శి జోగ రాంబాబు



**ఆళ్లపల్లి ఆగస్టు 3 నవభూమి:** ఆళ్ళపల్లి మండల కేంద్రంలో విలేకరులతో జోగ రాంబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఆగస్టు 9 ప్రపంచం ఆదివాసి దినోత్సవంను గౌరవంగా జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా ఆదివాసుల సాంస్కృతిక విలువలు, జీవనశైలి, మన హక్కులను గుర్తించడమే మన లక్ష్యం. ఈ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాగాస్వాములై మన గొప్ప చరిత్రను స్మరించుకోవాలి. మన హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. సంస్కృతి రక్షనే ఆదివాసుల అభివృద్ధి కి మార్గం. అడవి మా అమ్మ, భూమి మా హక్కు! గిరిజనుల ఉనికి కోసం ఉద్యమం ఓ అవసరం. ఐదవ షెడ్యూలు మన రాజ్యాంగ రక్షణ. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని, విద్యార్థులకు గ్రామస్తులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు ర్యాలీలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలి. ప్రభుత్వం గిరిజనుల హక్కులను పకడ్బందీగా అమలు చేయాలి. పోడు భూముల పంపిణీ, అరణ్య హక్కులు, వనజీవుల హక్కుల సకాలంలో అమలు చేయాలి. ప్రతి గూడెంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేయాలి, ఈరోజును ఉద్యమ ఆమోదంగా మార్చుకొని గిరిజనుల భవిష్యత్తుకు బలంగా నిలుద్దాం అని జోగ రాంబాబు పిలుపునిచ్చారు.

# మల్లాపూర్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు: అమ్మవారిని దర్శించుకున్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** శ్రావణమాస బోనాల ఉత్సవాల్లో సందర్భంగా ఆదివారం మల్లాపూర్ ఈదమ్మ అమ్మవారి దేవాలయం విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్, నెమలి అనిల్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి రెడ్ స్టార్ కరాటేలో మెడల్స్

**గుండాల ఆగస్టు 3 నవభూమి:** గుండాల విద్యార్థులు ఖమ్మంలో సౌత్ ఇండియా వరల్డ్ షోటోకాన ఆధ్వర్యంలో జరిగిన కరాటే టోర్నమెంటులో గుండాల విద్యార్థులు మెడల్స్ సాధించారు. గుండాల మండలంలోని ఎంపీపీ ఎస్ స్కూల్ అండ్ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ నందు విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలో చరణ్ తేజ, ఉదయ్ కిరణ్ గోల్డ్ మెడల్స్, గౌతం సిల్వర్ మెడల్, అనుజ్ఞ చైనీస్ బ్రాంజ్ మెడల్ సాధించారు. వీరికి శిక్షణ ఇచ్చినటువంటి మాస్టర్ సుధాకర్, ఇన్చార్జి మాస్టర్ సమ్మయ్య, గ్రాండ్ మాస్టర్ వెంకట్ బాబును గుండాల ప్రజలు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.
హైస్కూల్ హెడ్మాస్టర్ పార్వతమ్మ, ప్రాథమిక స్కూల్ హెడ్ మాస్టర్ రమేష్ మాట్లాడుతూ కరాటే నేర్చుకున్న వారు యొక్క శరీరాన్ని దృఢపరుచుకోవడం అలాగే ఆరోగ్యవంతంగా ఉండడం దానితోపాటు క్రమశిక్షణ కలిగి ఉండడం సెల్ఫ్ డిఫెన్స్ లో ఆత్మస్థైర్యాన్ని నింపుకొని ఉంటారని మండల విద్యాశాఖ అధికారి మాట్లాడడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు



కూడా వారి వారి పిల్లలను అభినందించారు. అదేవిధంగా గుండాల గ్రామ పెద్దలు పత్రికా విలేకరులు కూడా అభినందించడం జరిగింది

# వెంకటేశ్వరుని సన్నిధిలో శ్రావణ శోభ

■ ఘనంగా వార్షిక పవిత్రోత్సవాలు ప్రారంభం





**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు3 :** తెలంగాణ తిరుపతిగా పేరు గాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంశ్రావణశోభతో విరాజిల్లు తున్నది. స్వామివారిఆలయంలో వార్షికపవిత్రోత్సవ ములు ఆదివారం ఘనంగా ప్రారంభమై నవి. స్వామి వారికి, అమ్మ వార్లకు పట్టు వస్త్రములను ధరింపచేసిభక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం8-15 నిమిషము లకుస్వామివారి అనుజ్ఞపొంది యాగశాల యందు పూజాదికములు ప్రారంభించి, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం,పంచ గవ్య ప్రాశన, ఋత్వికరణం, మండపారధ నల అనంతరంకలశస్థాపన ప్రధాన అర్చ కులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు చేశారు. ఉదయం సుప్ర భాత సేవ,అర్చన,నైవేద్యం తర్వాత శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని అమ్మవార్లను పవిత్రోత్సవ మండపం యాగశాలకు అర్చకులు తీసుకొని వచ్చి ఒక వేదికపై నవ కలశాన్ని,మరో వేదికపై ప్రాయశ్చిత్త కలశాన్ని ప్రతిష్టించి,అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి వారిని ఆశీనుల్ని చేశారు. అగ్నిమథనం, హోమ క్రతువు నిర్వహించి పవిత్ర మాలలకు పుష్ప అధివాసం, ధాన్యఅవాసం, శయ్యాది వాసం నిర్వహించి అనంతరం మహానివే దన, నీరాజనమంత్రపుష్పములు జరుపు టతో మొదటిరోజు పవిత్రోత్సవ కార్యక్రమ ములు ముగిసినవి. ఈ సందర్భంగా శ్రీని వాస శర్మ మాట్లాడుతూ



శ్రావణమాసాన్ని పండుగలమాసం అంటారని అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రావణమాసంలో మరింత శోభతో ఆలరాగుతారని అన్నారు. శ్రావణమాసం లో జరిపేపవిత్రోత్సవంలనుఎంతో నయన మనోహరముగానిర్వహిస్తారని తెలిపారు. వెంకటేశ్వర స్వామి వారు నిత్యం ఏదో ఒక ఉత్సవంతో శోభిస్తారని,ఆలయంలో జరిగే పూజలు,ఉత్సవాలలో తెలుసో తెలియకో ఏమైనా పొరపాట్లు జరిగితే చేసుకునే ప్రాయశ్చితాన్ని పవిత్రోత్సవ ములు అని అంటారని శ్రీనివాస శర్మ తెలిపారు. స్వామివారి ఆలయంలో జరిగే యజ్ఞయాగాదులలో లోపాలను పూర్ణా హుతితో తొలగించినట్లుగా సంవత్సరం అంతా ఆలయ పూజా కార్యక్రమంలో జరిగే లోపాల నివృత్తి కోసం ఈ పవిత్రోత్స వాలు ఆచరించడం ధర్మమని మహర్షులు తెలిపారని అన్నారు. ఆలయంలో పవిత్ర వాతావరణం నెలకొల్పేందుకు మూడు రోజులు చేసే పవిత్రోత్సవాలు కనుల పండుగ సాగన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వా హణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు,వేద పండి తులు,అర్చకులు,వేదపారాయణ దారుల తోపాటు వార్షిక పవిత్రోత్సవములకు సహ కరించు హైదరాబాద్ వాస్తవ్యులు బృందా వనం వెంకటసుబ్బారావు దంపతులు, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# స్నేహితుల దినోత్సవం సందర్భంగా చెట్లు నాటిన దోస్తులు

**కొత్తగూడెం ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** హితం కోరేవాడు స్నేహితుడంటారు. స్నేహితుడు కష్టాల్లో ఆదుకుంటాడు. ఆపదలో అండగా నిలబడతాడు. అంతటి మహోన్నతమైన స్నేహానికి గుర్తుగా స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, పర్యావరణ పరిరక్షణలో నిజమైన స్నేహితుడు చెట్టు, స్నేహితుడు మన బాగు కోసం పరితపించినట్టే చెట్టు కూడా సమాజం బాగు కోసం పరితపిస్తుంది. దీనినిదృష్టిలో ఉంచుకొని ఒక్కొక్కరు ఒక్కొక్క చెట్టునే నాటి విభిన్న రీతిలో స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలోని శ్రీశ్రీశ్రీ గుండాల సాయమ్మ తల్లి దేవాలయం వద్ద స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్నేహితుల పేరు మీద ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్క చొప్పున సుమారు 50 మామిడి మొక్కలను సేకరించి సేకరించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఉమర్ ఫారూఖ్, సింగం అరుణ్ కుమార్, మునవర్,ఎస్ డి



రవితేజ, ఈశ్వర్, అజార్, తోకిరి రవికుమార్, మాల శ్రీనివాస్, సింగం గౌతం, రాకేష్, ఆముదాల అనిల్, ఈశ్వర్ తదితరులున్నారు

# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

## ■ ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



**రుద్రంపూర్ ఆగస్టు 3 నవభూమి:** గోదావరిఖని లో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐఎన్టియుసి ) సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్, రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో ప్రతి సమస్య పరిష్కారానికి యూనియన్ కృషి చేస్తుందని తెలియజేస్తూ యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సింగరేణి ఉద్యోగులు సుదీర్ఘకాలంగా ఇబ్బంది పడుతున్న పలు అంశాల పరిష్కారానికి కోర్ కమిటీలో జనక్ ప్రసాద్ చర్చించారని ఒక ప్రకటనలో తెలిపిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్. ముఖ్యంగా సింగరేణి కార్మికులు సుదీర్ఘకాలంగా ఇబ్బంది పడుతున్న పెర్క్స్ పై ఆదాయ పన్ను రాయితీ, సొంతింటి పథకం, మారుపేర్ల మార్పు, ఉద్యోగుల ప్రమోషన్ పాలసీలు, మెడికల్ బోర్డు రెండు సంవత్సరాల కాలపరిమితి ఉన్న ప్రతి ఉద్యోగి మెడికల్ ఇన్వాల్యుడేషన్, అండర్ గ్రౌండ్ అన్ఫిట్ ఉద్యోగులకు సూటబుల్ జాబ్ ఇప్పించుట, నూతన బొగ్గు బావుల ఏర్పాటు మరియు నూతన రిక్రూట్మెంట్ పలు అంశాలపై కోర్ కమిటీ సమావేశంలో జనక్ ప్రసాద్ చర్చించడం జరిగిందని తెలియజేశారు. కొత్తగూడెం ఏరియాలో సర్ఫేస్ జనరల్ మజ్దూర్ స్థానికంగా ఉన్న ఉద్యోగులకు ఇప్పించుట కృషి చేయాలని అదేవిధంగా ఏరియాలో పలు సమస్యల గురించి జనక్ ప్రసాద్ కు వివరించడం జరిగిందని తెలియజేశారు. కార్మిక సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ఐఎన్టీయూసీ యూనియన్ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ తెలియజేశారు. ఈ సమావేశంలో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు త్యాగరాజన్, నరసింహారెడ్డి, ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జే.వెంకటేశ్వర్లు, మణుగూరు వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మహిళా శక్తిని చాటిచెప్పేవే బోనాల పండుగలు

### స్త్రీలను పూజించడం తెలంగాణ సంస్కృతిలో మహోన్నత సంప్రదాయం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** మహిళా శక్తిని చాటి చెప్పేవే బోనాల జాతరలు, పండుగలని, అనాదిగా తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా పెద్ద ఎత్తున బోనాల పండుగలు జరుపుకొని మహిళలకు ఉన్నత స్థానంలో నిలుపుతున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రైతుబజారులో వ్యాపారుల కుటుంబాలు ఆదివారం నిర్వహించిన శ్రావణ మాస బోనాల ఉత్సావాల్లో అయన పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ స్త్రీలను పూజించడం తెలంగాణ సంస్కృతిలో మహోన్నతమైన సంప్రదాయమని, అనాదిగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని నేటితరం కొనసాగించడం అభినందనీయమన్నారు. అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని భావితరాలు అందించడం ప్రతిఒక్కరి బాధ్యత అని, ఇలాంటి ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను పెంచి రాగద్వేషాలను, అంతరాలను దూరం చేస్తాయని తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందని అన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రాము, మదన్ లాల్, వేణు, పద్మ, కుమారి, తులసి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్షిప్‌డే నాడు కలుసుకున్న రుద్రంపూర్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు



**రుద్రంపూర్ ఆగస్టు 3 నవభూమి:** రుద్రంపూర్ హైస్కూల్ నందు 1990 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందరూ కలుసుకుని ఫ్రెండ్షిప్ డే చేసుకున్నారు. ఈ సందర్భంగా రుద్రంపూర్ పూర్వ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ రాక్ బ్యాచ్ గా పేరుపొందిన అందరు కలిసి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్షిప్ డే గుర్తుగా మొక్కలు నాటారు.

# హైదర్ నగర్‌లో గంజాయి పట్టివేత

### ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3:** విశ్వసనీయ సమాచారం ఆధారంగా కేపీహెచ్‌బీ పోలీసులు డ్రై గంజా తో ఇద్దరిని పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హైదర్ నగర్ కేపీహెచ్‌బీ కాలనీలోని వాటర్ పంప్ హౌస్ వద్ద, పిల్లర్ నెం.659 సమీపంలో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా, వారు వరుసగా ఏ.శివశంకర్ (22), ఎన్.లక్ష్మణ్ (42) అని గుర్తించారు.

# చేపలవేటకు వెళ్లి మృతి చెందిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి: సిపిఎం

**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు 3 :** చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడిన మృతుల కుటుంబాలకు ఎక్స్రేషియా చెల్లించాలని సిపిఎం పార్టీ ఆదివారం బంజర గ్రామంలో జరిగిన కార్యక్రమంలో డిమాండ్ చేసింది. బంజరగ్రామానికిచెందినవ్యవసాయకూలీ పనులు చేసుకుంటూ జీవనంకొనసాగించే ముగ్గురు వ్యక్తులు పనికి వెళ్లివచ్చి ఆశతో చేపలవేటకు కట్టలేరుకు వెళ్లి గల్లంతై మృతి చెందిన రేక్కాడితే గాని డొక్కాడని నిరుపేదగిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ డిమాండ్ చేశారు. బంజర గ్రామానికి వెళ్లి మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ గతశాసనసభ ఎన్నిక లలో కాంగ్రెస్పార్టీ అధికారంలోకి వస్తే వ్యవ సాయ కూలీలకు,ప్రమాదంలోచనిపోయిన కుటుంబాలకు కూలి బీమా వర్తింపచేసి ఐదు లక్షల రూపాయలు అందిస్తామని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేర కు కూలి బీమాను వర్తింపజేసి ఉన్నట్లు యితే చనిపోయిన కుటుంబాలకు కూలి బీమా క్రింద 5 లక్షల వచ్చేయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయ కూలి బీమానువర్తింపజేసికూలీలను ఆదుకోవా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన



నియోజకవర్గపరిధిలోనిముగ్గురువ్యక్తులు చేపలవేటకు వెళ్లి నదిలో నీటమునిగి చని పోయిన దానిపై స్పందించి నిరుపేదలైన గిరిజనకుటుంబాలకుచెందిన బాదావత్ రాజు,భూక్య కోటేశ్వరరావు,భూక్య సాయి రాం కుటుంబాలకు10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు ఆంగోతు వెంకటేశ్వర్లు,రంగా,మంత్రియా, నాయకులు బిక్షాలు,నాగలవంచ వెంకట రామయ్య,దివ్వెల వీర ఆంజనేయులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితంగా స్నేహితుల దినోత్సవం

**జూలురుపాడు, ఆగస్ట్ 03 (నవభూమి ప్రతినిధి)** స్నేహానికన్న మిన్న లోకాన లేదురా.. కడదాక నీడల నిను వీడి పోనురా...నీ గుండెలో పూచేటిది నీ శ్వాస గా నిలిచేటిది ఈ స్నేహ మొకటేనురా.. ప్రకృతి ప్రసాదించిన బొప్పాయి,కర్బూజా,పుచ్చ ఫలాలే కేకులుగా ఆహార ప్రాముఖ్యతను తెలుపుతూ కిస్మిస్, ఖర్జూరం,బాదం,జీడిపప్పు, తదితర ఎండుఫలాలతో సాత్విక ఆహార పంపిణీ తో పర్యావరణానికి హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్ల కార్డులు ప్రదర్శిస్తూ వినూత్న రీతిలో ఆనందోత్సాహాల నడుమ ఆదివారం మండల కేంద్రంలో ఆరోగ్య జీవన యాత్ర బృందం ఆధ్వర్యంలో ప్రపంచ స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఉదయకాలపు నడకకు విచ్చేసిన అనేకమంది సభ్యుల సమక్షంలో కేక్ కోసి ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణకు పాటు పడతామని ప్రతిజ్ఞ చేశారు. స్నేహానికి సంబంధించిన విషయాలపై పలువురు ప్రసంగించారు. భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడం కోసం కాలుష్య




కారమైన వ్యర్థాలను నివారించాలని మొక్కలు నాటి సంరక్షించి పచ్చదనాన్ని పెంచాలని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ భూతంపై యుద్ధం ప్రకటించిన పర్యావరణ పరిరక్షణ యోధుడు తిప్పర్తి శివ ప్రత్యేక వస్త్రధారణతో పలువురిని ఆకట్టుకున్నాడు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుడు బొర్రా ప్రసాద్ పండ్లు ఫలాలు అందించారు. వేముల నాగేశ్వరరావు యోగా బృందానికి స్టీల్ ప్లేట్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాకర్ బాపట్ల వెంకటేశ్వరరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, కనకపుడి దయానంద్,పెండ్యాల రాము,ఆరోగ్య జీవనయాత్ర సభ్యులు వేల్పుల బోస్,బండ్ల వెంకట్, నరేష్, బసవయ్య, నవీన్, కిరణ్, కోటేశ్వరరావు, కృష్ణమాచారి ,వీరన్న పాల్గొన్నారు

# స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రుద్రంపూర్ ఆగస్టు 3 నవభూమి:** పిఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపిన 2001-2002 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్టేడియం గ్రౌండ్ ఎదురుగా పిఆర్ ఫంక్షన్ హాల్ నందు 2001-2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమములో ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు. ఒక్కొకరు ఒక్కొక్క హోదాలో పోలీస్, టీచర్, బ్యాంక్ మేనేజర్, డాక్టర్, సింగరేణి జీ.యం, ఫోటో గ్రాఫర్, రియల్ ఎస్టేట్, ప్రవేట్ జాబ్స్, ఆర్.టి.సి, రాజకీయాలలో, లిరిక్ రైటర్ గా ఎవరికి నచ్చిన వృత్తిలో అందరూ సెట్ అయ్యారు. అందరూ కూడా స్నేహితుల దినోత్సవం రోజు ఇరువై మూడు సంవత్సరాల తర్వాత అందరూ కలవడం వారి వారి జ్ఞాపకాలను పంచుకుని భావోద్వేగానికి గురి అయ్యారు. సంతోషం వ్యక్తపరిచారు. స్నేహం అంటే కేవలం కలిసిన వెంటనే నా క్లాస్ మెంట్ అని మాత్రమే కాకుండా ఎవరూ కూడా కష్టాల్లో ఉంటే వారి కష్టాల్లో కూడా స్నేహితులు అందరూ కూడా చేదోడు వాతోడుగా ఉంటూ ముందుకు సాగుతున్నారు. ఇట్టి స్నేహం చిరకాలం ఉండాలని, మీ పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని, బాగా చదివించి మంచి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా, అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉండే విధంగా చేయాలని ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు వారి కుటుంబాలతో కలిసి భోజనాలు చేసి అనంతరం వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు. వెంటనే కల్చరల్ ప్రోగ్రామ్స్ చేసి ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమములో బ్యాంక్ మేనేజర్ జగన్, టీచర్ కత్తుల సతీష్, డాక్టర్ సతీష్, టీమ్ లీడర్ గుంపుల శ్రీనివాస్, దేవేందర్, ఏలూరి రాజేష్ కుమార్, వాడపల్లి రమేష్ బాబు, సందీప్, జోగి వెంకటేశ్వర్లు, శంకర్, అన్వర్, హైమద్,ముత్యాల రమేష్, రాజేశ్వరరావు, సాగర్ బాబు, గారే శ్రీనివాస్, కృష్ణ, రఘు, చెవుల బాలకృష్ణ, స్వర్ణ లత, కవిత, మల్లీశ్వరి, బిపాషా, తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు

## రుద్రంపూర్, గౌతమ్ పూర్ గ్రామపంచాయతీలలో గ్రామీణ వికాసం

**రుద్రంపూర్ ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** బీజేపీతోనే సాధ్యం అనే కరపత్రాలతో మరియు గ్రామ సౌభాగ్యం బిజెపితోనే సాధ్యం అనే గోడ స్టిక్కర్లతో రెండు గ్రామ పంచాయతీలోని ఇంటింటికి వెళుతూ మోడీ అభివృద్ధి పథకాలపై ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. తెలంగాణలో మార్పు రాలే బతుకులు మారాలంటే గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా మోసం చేసింది. తెలంగాణలో బీఆర్ఎస్ అరాచక పాలనకు కొనసాగింపుగా కాంగ్రెస్ పాలన ఉంది నెరవేర్చని హామీలు అవినీతి విధానాలు అసమర్ధ పాలన అస్తవ్యస్త ఆర్థిక విధానాలు పేదలు అనగారిన వర్గాల పట్ల నిర్లక్ష్యం తెలంగాణలో కొనసాగుతున్నాయి అంటూ ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్ నరేంద్రబాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొనగంటి రాజు, మండల ప్రధాన కార్యదర్శి రతన్ లాల్ పాసి,బడేరమేష్,సోప్పరిక్రాంతి, సత్యనారాయణ, జెల్ల స్వప్న, మాచర్ల మహేష్, తాతపూడి అనిల్, కోళ్ల హరీష్ పాల్గొన్నారు



# నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదు

**(1 వ పేజీ తరువాయి)** ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలో 95 లక్షల పేద కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, వీరికి పది లక్షల రూపాయల పరిమితి గల ఆరోగ్యశ్రీ కార్డు కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ముదిగొండ మండలంలో 84 శాతం ఇండ్లకు గృహ జ్యోతి పథకం అమలు అవుతుందని అన్నారు. మానవీయ కోణంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, 22 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. ఎస్సి ఎస్టి, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేలా 104 యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రుణాలు మహిళలకు అందిస్తామని అన్నారు. కమలాపురం గ్రామంలో చేపట్టిన గోదాముల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాల జారీ చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 10 కోట్ల రూపాయలతో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాముల నిర్మాణానికి డిప్యూటీ సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని అన్నారు. గోదాముల ద్వారా రైతులు పండించే వరి, ఇతర పంటల స్టోరేజీ సమస్య తీరుతుందని అన్నారు. ఉగాది నుంచి ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్నదని అన్నారు. 500 రూపాయల బోనస్ వల్ల వరి ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి గోదాములు ఖమ్మం



జిల్లాలో చాలా అవసరం పడతాయని, మరింత విస్తరణ దిశగా ప్రణాళికలు తయారు చేస్తామని అన్నారు. ముదిగొండ చుట్టు పక్కల రైతులకు ఈ గోదాములు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఎం.డి. లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలో 51 సొంత గోడౌన్ లు ఉన్నాయని, దీంతో పాటు స్టోరేజ్ కోసం ప్రైవేట్ గోదాంలను కూడా వినియోగిస్తున్నా మని అన్నారు. ప్రతి జిల్లాలో అదనంగా గోదాం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డిమాండ్ ఉన్న చోట వెంటనే భూ కేటాయింపులు చేసుకొని అదనపు వేర్ హౌసింగ్ నిర్మిస్తున్నామని అన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం పెదమండవ గ్రామం ఎస్సీ కాలనీలో 58.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ అలీమ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజలు, సాంస్కృతిక సారథి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.











# ధర్మస్థల అమానవీయ ఘటనల నిగ్గు తేల్చాలి

## ■ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి



**కొత్తగూడెం ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** మూడు దశాబ్దాలుగా కర్ణాటక రాష్ట్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రం ధర్మస్థల లో మహిళలు, యువతుపై జరుగుతున్న దారుణ అత్యా, హత్యాకాండ గంటల నిగ్గు తేల్చాలని, ఆ ప్రాంతంలో మృతదేహాలను తీయిస్తూ విచారణ చేపడుతున్న సిట్, పోలిసు యంత్రంగానికి పూర్తి స్వేచ్ఛ కల్పించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి డిమాండ్ చేశారు. మహిళా సమాఖ్య కొత్తగూడెం పట్టణ శాఖ 3వ మహాసభ ఆదివారం 'శేషగిరిభవన్'లో మునిగడప పద్మ, మేదిని లక్ష్మి, పైడిపల్లి లక్ష్మి, దారా లక్ష్మి, పుట్టి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమాఖ్య జెండాను ఎగురవేసిన అనంతరం జరిగిని ప్రతినిధుల మహాసభలో లక్ష్మి కుమారి మాట్లాడుతూ ధర్మస్థల లో వందలాది మంది మహిళలు, యువతులపై అత్యాచారం జరిగిపి



హత్యచేసి పూడ్చేశారని, ఈ ఘటనల్లో ఎంతటివారున్నా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బలమైన ఉద్యమాలు నిర్మించడం ద్వారానే మహిళలకు, మహిళా చట్టాలకు, హక్కులకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడుల అరికట్టడంలో పాలకులు విఫలం చెందుతున్నారని, బృన హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్ష వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు పాలకులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా సాధికారత సాధన, సమాన హక్కులు, 33 శాతం రిజర్వేషన్ అమలుకోసం మహిళాలోకం ఉద్యమబాట పట్టాలని, మహిళలను నిర్లక్ష్యం చేస్తున్న పాలకులపై తిరగబడాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో జిల్లా సహాయ కార్యదర్శి మామిడాల ధనలక్ష్మి, ప్రచార కార్యదర్శి కరీషే రత్నకుమారి, నాయకులు భరిగెల సంపూర్ణ, గోనె మని, సత్తెనపల్లి విజయలక్ష్మి, పొలమూరి ధనలక్ష్మి, పైడిపల్లిపల్లి లక్ష్మి, షాహీన్, కౌసర్, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

## వెండి ఆభరణాలు బహూకరణ





**అన్నపురెడ్డిపల్లి ఆగస్టు 3 నవభూమి:** శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో ఆదివారం నాడు కొమరాజు ఖమ్మం పట్టణ వాస్తవ్యులు భరద్వాజస గోత్రం వారు శ్రీ కుమార్ రాజు కమలాదేవి కుటుంబీకులు కొమర్రాజు లక్ష్మీనరసింహ, ప్రవీణ్, చైతన్య దంపతులు సర్వేశ్ కుటుంబీకులు, కుమార్ రాజు రామచంద్ర నవీన్, ప్రియాంక ఈశా, నిఖిల్ కుటుంబీకులు ఆలయంలో గల శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారికి 2.306 గ్రాముల వెండి తొడుగులు సూర్య కిరీటం శంకు చక్రముల హస్తములు అభయము హస్తం లడ్డు చేయి మరియు తొండము బొజ్జ నామాలు కళ్ళు వెండి తోటి తయారు చేయించి ఆలయము నకు తీసుకొని వచ్చి స్వామివారికి సమర్పించి ఉన్నారు. దీనితోపాటు మకర తోరణం శివపార్వతులకు ఉత్సవ విగ్రహములకు మకర తోరణములు సమర్పించి ఉన్నారు. శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారికి సమర్పించి ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ మల్లెల నరసింహారావు, కుటుంబీకులు గ్రామ పెద్దలు పర్సా వెంకటేశ్వరావు, మరికొంతమంది గ్రామస్తులు పాల్గొని అట్టి స్వామివారికి వెండిని సమర్పించిన వారికి శాలువాతో సత్కరించి స్వామివారి సేవలో మేనేజర్ పివి రమణ అట్టి స్వామివారికి వెండి తొడుగులు బహుకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపి ఆలయ మర్యాదలతోతీర్థ ప్రసాదములు అందజేసి కృతజ్ఞతలు తెలియపరచారు

## పాత సూరారం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి గంగమ్మ తల్లి దేవాలయాల నిర్మాణం

### బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో విగ్రహాల ఊరేగింపు: పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ టౌన్ ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలం పరిధిలోని పాత సూరారం గ్రామంలో ఇటీవల ముత్యాలమ్మ తల్లి గంగమ్మ తల్లిలి దేవాలయాలను నిర్మించారు. ఆదివారం నుండి మంగళవారం వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు జరగనున్నాయి. ఆదివారం బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి గంగమ్మ తల్లి విగ్రహాలతో పాటు ఇతర విగ్రహాలను పాత సూరారం గ్రామంలో అట్టహాసంగా ఊరేగించారు. గ్రామంలో హోమం పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాపర్తి వెంకటాచారి, నిర్వాహకులు కూరాకుల వెంకన్న, లావుడ్య శ్రీను, బానోత్ లచ్చిరాం, బొల్ల కృష్ణ, జామ్లు, భూక్య బావ్ సింగ్, గుగులోతు రాంబాబు పాల్గొన్నారు.





# భూక్య లాల్ సింగ్ నాయక్ ధన్యజీవి


- విగ్రహ ఆవిష్కరణలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- మాజీ డిసియంయస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు
- సేవాలాల్ సేన ఆశయాలు కొనసాగించిన గొప్ప వ్యక్తి లాల్ సింగ్ నాయక్
- సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్



**పాల్వంచ రూరల్ ఆగస్టు 3 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామంలో భూక్య లాల్ సింగ్ నాయక్ స్మారక విగ్రహాన్ని ఆయన కుమారులు హుస్సేన్ నాయక్ – హేమల్లీ, గోవింద్ – అమల, మోహన్ – సంధ్య, రమేష్ రాథోడ్ – లీలా, కుమార్తెలు శాంతి, సావిత్రి, ధరావత్ చంద్య, మాలోత్ హరి లు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా లాల్ సింగ్ నాయక్ నూతన స్మారక విగ్రహాన్ని సిపిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా ఆదివారం ఆవిష్కరించారు. లాల్ సింగ్ ధన్యజీవి అని కొనియాడారు. సేవాలాల్ సేన ఆశయాలు కొనసాగించిన గొప్ప వ్యక్తి లాల్ సింగ్ నాయక్ అని సేవా లాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బాణోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేందుకు తామంతా కంకణబద్దులమై పనిచేస్తామని అన్నారు.

**పెద్ద బాలశిక్ష పుస్తకాలను పంపిణీ చేసిన లెనిన్ రాథోడ్**

ఇల్లందులపాడు తండా ప్రాథమిక పాఠశాల, పాండురంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భూక్య లాల్ సింగ్ నాయక్ జ్ఞాపకంగా పెద్ద బాల శిక్ష పుస్తకాలను రమేష్ రాథోడ్ తనయుడు లెనిన్ రాథోడ్, అక్షయ రాథోడ్ లు పంపిణీ చేసారు. ఈ పుస్తకాల పంపిణీ సందర్భంగా పంపిణీ సందర్భంగా రమేష్ రాథోడ్ మాట్లాడుతూ చదువు మాత్రమే మన జీవితాన్ని



మార్చగలదని, మీ జ్ఞాన సంపద అభివృద్ధినీ కాంక్షిస్తూ పుస్తకాల పంపిణీ చేసినట్లు అయన కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

స్మారక విగ్రహం ముందు మామిడి మొక్క నాటిన పిట్టల వెంకన్న: పాండురంగాపురం నివాసి పిట్టల వెంకన్న లాల్ సింగ్ నాయక్ విగ్రహం ముందు మామిడి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసియంయస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, నవభూమి దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్ తుమ్మలపల్లి ప్రసాద్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయక్, టిఎస్ టిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సపావట్ బాలకృష్ణ చౌహాన్, యర్రంశెట్టి ముత్తయ్య, కొండ వెంకన్న, గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షులు బాలినేని సత్యనారాయణ, జాలే జానకి రెడ్డి, బానోత్ భరత్ నాయక్, పూసల విశ్వనాధం, మార్గం అంకయ్య, చిన్న వెంకట్రామయ్య, మనువళ్ళు, మనువరాళ్లు రాజేందర్, విజయ, జితేందర్. మహీందర్, సాయి ప్రకాష్, సాయి దీపికా, లెనిన్ రాథోడ్, అక్షయ రాథోడ్, శ్యామ్ మాలోత్, గోవర్ధన్, రవి, సందేశ్, లోకేష్, మాజీ ఎంపీటీసీ మాలోత్ రామనాథం, మాలోత్ నాగేశ్వరరావు, సంతోష్,, శ్రీనివాస్ బాధవత్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.









## హైదర్‌నగర్‌లో యువతి అదృశ్యం: కేపీహెచ్‌బీ పోలీసులు గాలింపు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 3:** హైదర్ నగర్‌లో ఓ యువతి అదృశ్యమైన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హైదర్ నగర్‌కు చెందిన గౌని అంజనేయులు కుమార్తె మనోర (28) మూడు సంవత్సరాల క్రితం ఆలంపురకు చెందిన అంజనేయులును వివాహం చేసుకుంది. భర్తకు కిడ్నీ సమస్య రావడంతో, రెండు నెలల క్రితం తండ్రి ఇంటికి తిరిగి వచ్చి వసంతనగర్‌లోని ఓ కళాశాలలో హౌస్ కీపింగ్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తోంది. గత జులై 28 ఉదయం 8 గంటల సమయంలో, ఎప్పటిలాగే సహోద్యోగులతో కలిసి పనికి వెళ్లిన మనోర ఆ రాత్రి ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికినా ఫలితం లేకపోవడంతో తండ్రి గౌని అంజనేయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ప్రారంభించారు. అదృశ్యమైన మనోర 5.5 అడుగుల ఎత్తు, నలుపు రంగు పూల డిజైన్ చుడీదార్, గులాబీ రంగు లెగ్గింగ్స్ ధరించి ఉంది. తెలుగు, హిందీ భాషలు మాట్లాడగలదు. ఆమె ఆచూకీ తెలిసినవారు వెంటనే దర్యాప్తు అధికారి ఎస్సై జి.మాణ్యం (ఫోన్: 8712566910)కు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.